# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 418 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.22.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# శ్రీ చైతన్య స్కూల్ ముస్తఫా నగర్ శాఖలో ఘనంగా బోనాలు సంబరాలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ముస్తఫా నగర్ బ్రాంచ్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లోటస్ బ్రాంచ్ లో బోనాలు పండగను విద్యార్థులు ,అధ్యాపకులు,సిబ్బంది ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ బోనాల వేడుకను ఉపాధ్యాయులు,విద్యార్థులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు . జనపదః నృత్యాలు,పాటలు,హారతులు, మంగళ వాయిద్యలతో పాఠశాల ప్రాంగణం సాంస్కృతిక వాతావరణాని తలపించింది. చిన్మరులు పట్టువస్త్రాలు ధరించి అమ్మవారి బోనాలు ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఈ రాకమైన సంప్రదాయః కార్యక్రమాల ద్వార పిల్లలో సంస్కృతి భక్తి భావన పెరుగుతోంది అని పేరు కున్నారు. ఈ బోనాల ఉత్సవాని విద్యార్థులు ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రీ ప్రైమరీ కో ఆర్డినేటర్ కృష్ణ గౌతమి, హైస్కూల్ deen ప్రవీణ్, ప్రైమరీ ఇంచార్జి వినీత, పిపిటి ఇంచార్జి తన్వీర్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లి తండ్రులు పాల్గున్నారు.

# డయాలసిస్ రోగులకు గుడ్‌న్యూస్తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

డయాలసిస్ పేషెంట్లకి రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. నూతనం 681 మంది డయాలసిస్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వం చేయూత పెన్షన్లని మంజూరు చేయనుంది ఈ మేరకు పెన్షన్ మంజూరు ఫైల్‌పై మంత్రి సీతక్క సంతకం చేశారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాకముందు 4011 మంది డయాలసిస్ పేషెంట్లకు సామాజిక పెన్షన్లని గత ప్రభుత్వం ఇచ్చింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4029 మంది డయాలసిస్ పేషెంట్లకు చేయూత పెన్షన్లని మంజూరు చేసింది రేవంత్ ప్రభుత్వం తాజాగా మరో 681 మంది డయాలసిస్ పేషెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేసింది. వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న డయాలసిస్ పేషంట్లను ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వం గుర్తిస్తుంది. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ గుర్తించిన 681 మంది డయాలసిస్ పేషెంట్ల వెరిఫికేషన్ పూర్తి చేసిన తర్వాత పెన్షన్లను సెర్ప్ మంజూరు చేసింది. 681 మంది డయాలసిస్ పేషెంట్లలో అత్యధికంగా హైదరాబాద్‌లో 629 మంది చికిత్స పొందుతున్నారు.

# జస్టిస్ వర్మను తొలగించాలని ఎంపీలు సంతకాలు స్పీకర్‌కు సమర్పణ

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

నోట్ల కట్ల వ్యవహారంలో ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అడ్డంగా బుక్ అయ్యారు. ఇంట్లో అగ్నిప్రమాదం కారణంగా మంటలు ఆర్పేందుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బందికి కళ్లు బైర్లు కమ్మే దృశ్యాలు కనిపించాయి.

అట్టపెట్టెల్లో భారీగా నోట్ల కట్టలు ప్రత్యక్షమయ్యాయి. దీంతో ఫైర్ సిబ్బంది షాక్ అయ్యారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను పైఅధికారులకు పంపించారు. ఆ ఫొటోలను అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నాకు పంపించారు. దీంతో ఆయన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. అనంతరం దర్యాప్తునకు ఆదేశించగా.. ఇంట్లో దొరికిన నోట్ల కట్టలు వర్మకు సంబంధించినవిగా కమిటీ తేల్చింది.

అయితే ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జస్టిస్ ఇంట్లో ఆ స్థాయిలో నోట్ల కట్టలు దొరకడంతో న్యాయవ్యవస్థకు చెడ్డపేరు వచ్చినట్లుగా కేంద్రం భావించింది. ఈ నేపథ్యంలో ఆయన్ను ఇంటికి పంపించాలని సిద్ధపడింది. ఇక జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలంటూ పార్లమెంట్ ఉభయ సభల్లో ఎంపీలు అభిశంసన తీర్మానాన్ని ఇచ్చారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఈ మేరకు 145 మంది ఎంపీలు పిటిషన్ సమర్పించారు. రాజ్యసభకు సంబంధించిన 63 మంది ప్రతిపక్ష ఎంపీలు నోటీసులు సమర్పించారు. కాంగ్రెస్, టీడీపీ, జేడీయూ, జేడీఎస్, జనసేన, ఏజీపీ, ఎల్‌జేఎస్పీ, ఎస్కేపీ, సీపీఎం మొదలైన పార్టీల ఎంపీలు మెమోరాండంపై సంతకాలు చేసి ఇచ్చారు. ఎంపీలు అనురాగ్ సింగ్ ఠాకూర్, రవిశంకర్ ప్రసాద్, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, పీపీ చౌదరి, సుప్రియా సులే, కేసీ వేణుగోపాల్, తదితరులు అభిశంసన తీర్మానానికి మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం పార్లమెంట్ ఉభయ సభల్లో అభిశంసన తీర్మానాన్ని కేంద్రం ప్రవేశపెట్టనుంది.



న్యాయవ్యవస్థకు మచ్చ రాకూడదన్న ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నారు.

జస్టిస్ వర్మ నివాసంలో అగ్నిప్రమాదం

మార్చి 14న జస్టిస్ యశ్వంత వర్మ నివాసంలోని స్టోర్ రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. రాత్రి 11:43 గంటలకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని చెల్లాచెదురుగా పడి ఉన్న నగదును గుర్తించారు. అనంతరం ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నగదు వీడియోలను రికార్డ్ చేసి ఢిల్లీ పోలీసులు.. సీనియర్ అధికారులకు పంచారు. అనంతరం భారత ప్రధాన న్యాయమూర్తికి సమాచారం అందించారు. దీంతో అప్పటి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఖన్నా విచారణకు ఆదేశించారు. దాదాపు రూ. 15 కోట్ల వరకు నగదు ఉంటుందని సమాచారం. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం.. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కానీ ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. కమిటీ విచారణ జరిపి నివేదిక సమర్పించింది. నోట్ల కట్టలు వర్మవిగా కమిటీ తేల్చింది. అయితే కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ వర్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.






**ఈవేళ మంచిమాట**

గాయాలు చేసేది మాటే, గాయాలు మానిపేది మాటే, ప్రాణం పోసేది మాటే, ప్రాణం తీసేది మాటే, మాటే నిన్ను గెలిపిస్తుంది, మాటే నిన్ను ఓడిస్తుంది, అందుకే మాట్లాడే ముందు జాగ్రత్త.

# ఈటల / బండిచీఫ్కు 'కొత్త' తలనొప్పి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

బిజెపి లో ఈటల, బండి మధ్య మాటల తూటాలు క్యాడర్ను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే రాజాసింగ్ రాజీనామా పార్టీకి దెబ్బ అని భావిస్తుండగా ఇప్పుడు ఈ పంచాయితీ కొత్త చీఫ్ రామ్చందర్ రావుకు తలనొప్పిగా మారింది. త్వరలో స్థానిక ఎన్నికలు జరగనున్న వేళ ఈ ప్రభావం ఫలితాలపై పడకుండా చూసే బాధ్యత ఆయనపైనే ఉంది. ఇవాళ ఢిల్లీ వెళ్లనున్న రామ్చందర్, విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి ఏ మేరకు పరిష్కరిస్తారనేది ఆసక్తిగా మారింది.

# అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 21**

జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. "రాష్ట్రంలో సరిపడినంత ఎరువులు ఉన్నాయి. ఆందోళన అవసరం లేదు. ఎరువుల దుకాణాల్లో ఎంత స్టాక్ ఉందో బయట నోటీస్ బోర్డు పెట్టాలి. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. ఇప్పటి వరకు 7లక్షలకుపైగా కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం. ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలి. అన్ని మండల కేంద్రాల్లో పంపిణీ జరగాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదు" అని సీఎం అన్నారు. కాగా ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

# చెన్నై అపోలో ఆసుపత్రిలో చేరిన సీఎం స్టాలిన్ స్టాలిన్ కు స్వల్ప అస్వస్థత

## మార్నింగ్ వాక్ చేస్తుండగా కళ్లు తిరిగిన వైనం

## ఆరోగ్యపరంగా స్టాలిన్ కు ఎలాంటి ఇబ్బంది లేదన్నవైద్యులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఈ ఉదయం ఆయన మార్నింగ్ వాక్ చేస్తుండగా. ఆయనకు కళ్లు తిరిగినట్టు అనిపించింది. దీంతో, ఆయనను హుటాహుటిన చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. స్టాలిన్ ను ఆసుపత్రిలో చేర్పించే సమయంలో ఆయన కుమారుడు, డీఎంకే వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయనిధి కూడా ఆయన వెంట ఉన్నారు. మరోవైపు, స్టాలిన్ అస్వస్థతకు గురయ్యారనే వార్తతో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తాజాగా, అపోలో మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ స్పందిస్తూ... ఆరోగ్యపరంగా స్టాలిన్ కు ఎలాంటి




ఇబ్బంది లేదని తెలిపారు. ఆయన లక్షణాలను పరిశీలించామని, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించామని వెల్లడించారు.

# 4 రోజులపాటు భారీ వర్షాలు

అమరావతి బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 22న అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ నెల 23న అల్లూరి సీతారామరాజు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. 24న అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం, అనకాపల్లి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

# మక్తల్ లో ఘనంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి అతి దగ్గరలో, కూతవేటు దూరంలో ఉన్న కర్ణాటకలోని యాదగిరి జిల్లా గుర్మిట్కల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించారని, మరోసారి చిత్తాపూర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని, రెండు పర్యాయాలు గుల్బర్గా నియోజకవర్గం నుంచి లోక్ సభ సభ్యుడిగా, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ, డెయిరీ, క్రీడలు, యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మల్లికార్జున ఖర్గే గాడ్ ఫాదర్ లాంటివారని, రాజకీయంగా వాకిటి శ్రీహరి ఎదుగుదలకు మల్లికార్జున ఖర్గే గారు పూర్తి స్థాయిలో అండదండలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే ..రాబోవు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రాజప్ప గౌడ కృష్ణ మండల అధ్యక్షుడు, కట్ట సురేష్ కుమార్ గుప్తా మక్తల్ మాజీ ఉపసర్పంచ్, బి .గణేష్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఏ. రవికుమార్, గొల్లపల్లి నారాయణ ,కోళ్ల వెంకటేష్, గాయత్రి అనిల్ ,సాయి ఫైనాన్స్ శీను, బోయ వెంకటేష్, కె.నాగేందర్, వాకిటి శ్యాము, ఫయాజ్, ఓబులేష్,జి.రవికుమార్, కల్లూరి గోవర్ధన్, పంచలింగాల నాగేష్, గొల్లపల్లి సూర్య కుమార్, ఉప్పర్ పల్లి ఆంజనేయులు, దండు రాము, కావలి రాజేందర్, వెంకట్ రాములు, పీర్ పాషా, మహమ్మద్ అఫ్రోజ్, బ్యాగరి సురేష్, వెంకటేష్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు


# బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ మక్తల్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

నారాయణ పేట జిల్లా మక్తల్ నియోజకవర్గ బీఎస్పీ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం మక్తల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు,మరియు పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో ఆయన నూతన కమిటీని ప్రకటించారు. మక్తల్ నియోజకవర్గ ఇంచార్జీ గా పాలెం వెంకటయ్య,నియోజకవర్గ అధ్యక్షుడిగా కెవి నరసింహ ఉపాధ్యక్షునిగా పరుశురాం,ప్రధాన కార్యదర్శి గా మల్ రెడ్డి,కార్యదర్శిగా బస్వరాజ్,కోశాధికారిగా మల్లికార్జున్ లను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం,ప్రజా,సమస్యలు బహుజన వర్గాలను ఏకం చేసి బహుజనుల కు రాజ్యాధికారం కోసం పని చేయాలని నూతన కమిటీకి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్,జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# హమ్మయ్య తల్లిదండ్రులకు పెద్ద తలనొప్పి తప్పినట్టే ఇక పాఠశాలల్లోనే ఆధార్ అప్డేట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

పిల్లల ఆధార్ కార్డ్ కోసం తల్లిదండ్రులు పడే శ్రమ అంతా ఇంతా కాదు. పనులన్నీ మానుకొని.. ఆధార్ సెంటర్‌లో క్యూలో నిల్చోని, వారి బర్త్ సర్టిఫికేట్, ఇతర పత్రాలన్నీ దగ్గర పెట్టుకొని..అబ్బో అదో పెద్ద ప్రాసెస్. పైగా ఐదేళ్లలోపు చిన్నారులకు బాల్ ఆధార్ మాత్రమే ఇస్తారు. ఐదేళ్ల తర్వాత దాన్ని మళ్లీ అప్డేట్ చేయించాలి. అది కూడా తల్లిదండ్రులకు పెద్ద తలనొప్పి. ప్రస్తుతం ఆధార్ సెంటర్ అంటే గంటల తరబడి పడిగాపులు కాయాలనే చిరాకు అందరిలో కనిపిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు Unique Identification Authority of India (UIDAI) కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై పిల్లల ఆధార్ కార్డ్ అప్డేట్‌ను వారి పాఠశాలల్లోనే జరిపేలా చర్యలు తీసుకోవాలని యోచిస్తోంది. దేశంలో దాదాపు ఏడు కోట్ల మందికిపైగా పిల్లలు తమ వేలిముద్రలను ఆధార్ కార్డ్ కోసం ఇవ్వాల్సి ఉండడంతో వాటి సేకరణకు పాఠశాలలకే బయోమెట్రిక్ యంత్రాలను పంపించాలని యు ఐ డి ఏ ఐ భావిస్తోంది. రెండు నెలల తర్వాత ఇది కార్యరూపం దాల్చనుంది. దశలవారీగా దీన్ని విస్తరించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం పసికందులు మొదలు ఐదేళ్లలోపు చిన్నారులకు వారి బయోమెట్రిక్ వివరాలు తీసుకోకుండానే ఆధార్ సంఖ్యను కేటాయిస్తున్నారు. వారికి ఐదేళ్లు వచ్చాక ఫింగర్ ప్రింట్ ఇచ్చి కార్డ్‌ను అప్డేట్ చేసుకోవాలి. ఏడేళ్లు వచ్చిన తర్వాత కూడా ఇలా చేసుకోనివారి ఆధార్ సంఖ్యల తొలగింపు జరుగుతుందని యు ఐ డి ఏ ఐనిబంధనలు చెబుతున్నాయి. 5–7 ఏళ్ల మధ్యనైతే ఉచితంగా, ఆ తర్వాత రూ.100 రుసుముతో ఆధార్ కార్డ్ అప్‌డేట్ చేస్తారు. పాఠశాలల్లో ప్రవేశాలు, ప్రవేశ పరీక్షలకు నమోదు, ఉపకారవేతనాలు పొందడం, ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలు వంటివాటికి బయోమెట్రిక్ అప్డేట్‌తో ఉన్న ఆధార్ అవసరం కావడంతో పాఠశాలలకు వెళ్లి పిల్లల నుంచి బయోమెట్రిక్ సేకరించే ప్రణాళికతో ఉన్నామని యు ఐ డి ఏ ఐ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈవో) భువనేశ్ కుమార్ వెల్లడించారు. ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా మొదలుపెడితే.. ఇక తల్లిదండ్రులకు ఆధార్ సెంటర్లలో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి తప్పుతుంది...

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా జరగాలిమోదీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

దేశవ్యాప్తంగా ఈసారి మంచి వర్షాలు కురుస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. ఇది రైతులకు, ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఊతమిస్తుందన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. %ఐూా%లో శుభాంశు శుక్లా త్రివర్ణ జెండా ఎగరవేయడం దేశ ప్రజలకు గర్వకారణమని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్లో భారత సైన్యం తమ లక్ష్యాలను 100శాతం పూర్తి చేసిందని మోదీ కొనియాడారు.

# బెట్టింగ్ యాప్స్ కేసులో ఈడీ దర్యాప్తు ముమ్మరం


## కేసులో నిందితులుగా ఉన్న సెలబ్రిటీలకు ఈడీ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

ఈనెల 23న దగ్గుబాటి రానా, 30న ప్రకాష్ రాజ్, ఆగష్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మి విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్న ఈడీ.

# ప్రేమోన్మాది ప్రియురాలిని కత్తితో పొడిచి చంపాడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

తన ప్రియురాలు మరొకరితో మాట్లాడుతోందని ఓ ప్రియుడు ఉన్మాదిగా మారాడు. ప్రియురాలిని కత్తితో పొడిచి చంపాడు. ఈ దారుణ ఘటన తమిళనాడులో చోటు చేసుకుంది. నాగపట్నంకు చెందిన దినేశ్ (27), సౌందర్య (25) ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యాయి. అయితే సౌందర్య మరో యువకుడితో చనువుగా ఉండటం దినేశ్ దృష్టికి వచ్చింది. దినేశ్ మందలించినా సౌందర్య మాట వినలేదు. ఈ క్రమంలో వారి మధ్య గొడవ జరగగా.. కత్తితో పొడిచి చంపి పరారయ్యారు. పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు.

# యూపీఐ లావాదేవీల్లో భారత్ టాప్.



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

భారత్‌లో నెలకు రూ.1800 కోట్లకుపైగా యూపీఐ చెల్లింపులులి భారత్‌లో యూపీఐతోనే 85 శాతం చెల్లింపులని వెల్లడించిన ఇంటర్నేషనల్ మానిటర్ ఫండ్(IMF) సంస్థ

# ప్రకాశం బ్యారేజీ గేట్లు ఎత్తివేత

విజయవాడ : ప్రకాశం బ్యారేజికి వరద ప్రవాహం కొనసాగుతుంది. గత రెండు రోజుల నుంచి కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు మునేరు, వైరా నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో బ్యారేజీకి చెందిన పది గేట్లను ఒక అడుగు పైకెత్తి 7,250 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు.

# పసుపులేటి వినోద్ సేవలు ఆనందనీయం...

## నేడే వినోద్ జన్మదిన వేడుకలు..



నివాస్ న్యూస్ రాజంపేట నియోజకవర్గం జులై 21 కీర్తిశేషులు మాజీ మంత్రి వర్యులు పసుపులేటి బ్రహ్మయ్య వారసుడు పసుపులేటి పవన్ కుమార్ వీరాభిమాని పసుపులేటి వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ప్రజలకు సేవ చేయాలని రాజంపేట యువత కోరుకుంటుంది. అన్నా అని పిలిస్తే నేనున్నా అంటూ అనేక సేవా కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొంటూ పేదలకు ఎటువంటి ఆపద వచ్చిన నేనున్నా అంటూ సహాయం చేస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తే పేదవాడి కళ సహకారం అవుతుందని వారు కోరుకుంటున్నారు.చిరు ప్రాయంలోనే సేవ చేయాలనే సంకల్ప బలం ఆయనకి జీవితంలో ముందడుగు అయినది. అదే త్యాగ సేవా హృదయంతో ఆనాదలకు దీనులకు దిక్కులేని వారికి వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అబగ్యులకి కళ్ళు లేని వారికీ ఇంకా ఎందరో అటువంటి దుర్భర జీవితం అనుభవిస్తున్న వారికీ అన్ని తానే కొడుకుగా తమ్ముడిగా తన సొంత ఖర్చులతో సహాయం చేస్తున్న మరియు పేదవారు ఎవరైనా హాస్పిటల్ నందు ఉన్న కూడా వారి వైద్యానికి వారి మందుల ఖర్చులకు తన వంతు సహాయంగా ఎంతోమంది నిరుపేదలకు అండగా నిలబడుతున్న పసుపులేటి వినోద్ కుమార్ ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి పసుపులేటి బ్రహ్మయ్య అలనాడు చేసిన సేవలు తన తనయుడు పసుపులేటి పవన్ కుమార్ అడుగుజాడల్లో నడుస్తూ సేవగా చేసి ప్రజల మన్ననలు పొందాలని రాజంపేట యువత కోరుకుంటుంది.ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలలో ఒక ప్రజా సేవకుడిగా నిలిచిన వ్యక్తి పసుపులేటి వినోద్ పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ గత ఆరు సంవత్సరాలుగా నిరంతరం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలలో నిరుపేద కుటుంబాలకి నిత్యవసర సరుకులు ఇస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నాడు పేద ప్రజలకి ఒక అన్నగా ఒక తమ్ముడిగా నిలుస్తున్నాడు ఇంకా వివరాల్లోకి వెళితే రోడ్డుమీద ఎంతోమంది ఆకలితో ఉంటారు వారికి కడుపునిండా అన్నం పెట్టడం వారిని సంతోష పెట్టడం వినోద్ చాలా సంతోషం అని అంటాడు అనాధా ఆశ్రమాలలో నిరాశ్రయులకు అనాధలకు ప్రతి నెల ఏదో ఒక కార్యక్రమం చేస్తూ అనాధలకి కడుపునిండా అన్నం పెడుతూ ఉంటాడు అంతేకాకుండా పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ తరపున చాలామందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు తన దగ్గరికి ఎవరు సహాయం వచ్చినా లేదు అనకుండా తనకున్న దాంట్లోనే పదిమందికి పంచి పెడతాడు ఆలు పెరగని తమ విలువైన సేవలు అందిస్తున్న పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి వినోద్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు పోవడం గమనార్హం.

# విలేకరి హత్యకు సుపారీ పొరపడి మరో వ్యక్తిపై హత్యాయత్నంచివరికి?



**ఏపీ/అనకాపల్లి జిల్లా నివాస్ న్యూస్ జులై 21**

విలేకరి హత్యకు సుపారీ ఇచ్చిన మహిళ, ప్రియుడు – పొరపాటున పక్కింటిలో ఉన్న మరో వ్యక్తిపై దాడి చేసిన దుండగులు – ఐదుగురు నిందితుల అరెస్టు తనవద్ద బంగారం, డబ్బు తీసుకుని తిరిగి ఇవ్వకుండా ఇబ్బందిపెడుతూ తనకు మరోవ్యక్తితో వివాహేతర సంబంధం ఉందంటూ కుటుంబ సభ్యులకు చెప్పి గొడవలకు కారణమైన వ్యక్తిని చంపించాలని ఓ మహిళ పన్నాగం వేసింది. దీనికోసం రూ.లక్ష సుపారి ఇవ్వగా, నిందితులు పొరపడి అసలు వ్యక్తి కాకుండా మరొకరిపై హత్యాయత్నం చేశారు. పోలీసుల రంగప్రవేశంతో పథకం బెడిసికొట్టింది. ఈ ఘటన అనకాపల్లి జిల్లాలో జరిగింది.

న్యాయం చేస్తానన్న విలేకరి : ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లాలోని ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డు సర్కిల్ కార్యాలయంలో డీటీసీ డీఎస్పీ మోహనరావు విలేకరులకు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరానికి చెందిన మేడిశెట్టి నూకేశ్వరికి పాయకరావుపేట మండలం వెంకటనగరానికి చెందిన వ్యక్తితో ఆరేళ్ల క్రితం వివాహమైంది. భర్తతో విభేధాలు రావడంతో మూడేళ్ల క్రితం విడిపోయింది. భర్తపై పాయకరావుపేటలో పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డుకు చెందిన ఓ న్యూస్ ఛానల్ విలేకరి పోలీసులతో మాట్లాడి న్యాయం చేస్తానని నూకేశ్వరిని నమ్మించాడు. దీంతో ఆమె అతనికి 6.5 తులాల బంగారం, రూ.లక్ష నగదు ఇచ్చింది.


వివాహేతర సంబంధం బట్టబయలు : కొన్ని నెలలకు వీరిద్దరి మధ్య విభేధాలు రావడంతో డబ్బు, బంగారం తిరిగి ఇవ్వాలంటూ విలేకరిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కోపం పెంచుకున్న ఆ విలేకరి నూకేశ్వరికి బర్రె పైడిరాజుతో వివాహేతర సంబంధం ఉన్న విషయాన్ని పైడిరాజు భార్యకు చెప్పేశాడు. దీంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. వీటన్నింటికి కారణమైన విలేకరిని హత్య చేయించాలని నూకేశ్వరి, పైడిరాజు భావించారు.

పొరపాటున మరొవ్యక్తిపై హత్యాహత్నం : కాకినాడ జిల్లాలోని తుని ప్రాంతానికి చెందిన సాగర్ సామియేలు అలియాస్ శ్యామ్, కేసరపూడి జాను ప్రసాద్, రాయుడు రాజ్‌కుమార్‌ను సంప్రదించి ఇందుకోసం ఒప్పందం చేసుకున్నారు. దీంతో ఈ నెల 11న వారి ముగ్గురికి అడ్డురోడ్డులోని విలేకరి ఇంటిని చూపించారు. వారు అదే రోజు రాత్రి మద్యం తాగి అతన్ని హత్య చేయాలని వచ్చి, పొరపాటున పక్కింటిలో ఉన్న ఈగలపాటి నాగేశ్వరరావుపై రాడ్డుతో దాడి చేసి అక్కడి నుంచి పారిపోయారు. నాగేశ్వరరావుపై జరిగిన దాడి కేసు విచారణ చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించారు.

ఐదుగురు నిందితులు అరెస్ట్ : అడ్డురోడ్డు సమీపంలోని ఓ లేఅవుట్‌లో ఐదుగురు నిందితులు ఉన్నారని తెలుసుకుని సీఐ రామకృష్ణ, ఎస్సై విభీషణరావు సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వీరిని విచారించగా సుపారీ హత్యగా తేలింది. వీరి నుంచి ఇనుప రాడ్డు, మొబైల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని, ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నామని తెలిపారు. వారం రోజుల్లో కేసును ఛేధించిన సీఐ, ఎస్సై, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# మూఢ నమ్మకంతో ఏడాదిన్నర మనవడిపై పగ పెంచుకున్న నాయనమ్మ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసిచేతికి హీటర్ తో వాత పెట్టింది

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 21**



గుంటూరు జిల్లాలో దారుణ ఘటన వెలుగు చూసింది. ఇతరులు చెప్పిన మాటలు విని మూడనమ్మకంతో ఓ వృద్ధురాలు తన మనవడి చేతిని కాల్చేసింది. ఆ తర్వాత హీటర్ పట్టుకోవడంతో బాలుడి చేతు కాలినట్టు క్రియేట్ చేసింది. బాలుడి తండ్రి వైద్యులను స్పందించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రి ఇద్దరూ కూలీ పనిచేసుకుంటారు. గుంటూరులోని నెహ్రూ నగర్‌లో నివాసం ఉంటారు. వీరికి ఏడాదిన్నర వయస్సున్న కొడుకు ఉన్నాడు బాలుడి పుట్టిన కొద్ది కాలానికే పెద నాన్న చనిపోయాడు. పెదనాన్న చనిపోవడానికి బాలుడి జాతకమే కారణమని ఎవరో ఆమెకు చెప్పారు. వారి చెప్పుడు మాటలను నాయనమ్మ పూర్తిగా తలకెక్కించుకుంది. అప్పటి నుండి బాలుడిపై కోపం పెంచుకుంది. తల్లిదండ్రులు ఇద్దరూ లేని సమయం చూసి పొయ్యి మంటలపై బాలుడి చేయి ఉంచింది. దీంతో మంటల్లో బాలుడి చేయి కాలింది. అయితే ఈ విషయాన్ని దాచి పెట్టిన నాయనమ్మ వాటర్ హీటర్ పట్టుకోవడంతోనే బాలుడి చేయి కాలిపోయిందని అబద్ధం ఆడింది. కాగా హీటర్ పట్టుకోవడం వల్ల ప్రమాదం జరగలేదని, ఎవరో కాల్చినట్టు ఉందని వైద్యులు చెప్పడంతో ఇంటికి వచ్చిన కొడుకు తల్లిని నిలదీయడంతో అసలు విషయాన్ని చెప్పింది. అయితే ఈ విషయాన్ని బయటకు పొక్కకుండా ఈ కుటుంబం జాగ్రత్త పడింది. విషయం బటయకు తెలిసి పోలీస్ కేసు నమోదైతే తల్లి అరెస్ట్ అవుతుందన్న భయంతో ఆమె కుమారుడు ఫిర్యాదు చేయలేదు. ప్రస్తుతం బాలుడికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# విభజన హామీలు అమలు చేయాలి

న్యూఢిల్లీ బ్యూరో : విభజన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు సుంకర పద్మశ్రీ డిమాండ్ చేశారు. సోమవారం నాడిక్కడ ఎపి భవన్‌లోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకుని మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తించారు. ఈ సందర్భంగా సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ప్రత్యేక హోదా హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కడపలో స్టీల్‌ప్లాంట్ పెట్టాలని, రైల్వే జోన్, పోర్టులు పెట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలని అన్నారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని, రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులివ్వాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు జేయాలని డిమాండ్ చేశారు. కరేడును కాపాడాలని, భూమిని కాపాడాలని పేర్కొన్నారు. కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని బాబు ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# రేవంత్ పై మంత్రుల ఫిర్యాదు?

పదేళ్లు నేనే సీఎం అనే కామెంట్లపై పార్టీలో తీవ్ర ప్రకంపనలు
మీనాక్షిని కలిసి ఆవేదన వెళ్లగక్కిన ఐదుగురు మంత్రులు
పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటే మేము భజన చెయ్యాలా ?
రాహుల్ అపాయింట్మెంటే లేదు రేవంత్ మళ్ళీ సీఎం ఎలా అవుతాడు?
సొంత ఇమేజ్ కోసం కాంగ్రెస్ పార్టీని బలి పెడితే ఊరుకోమని మండిపాటు
మళ్ళీ రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని స్పష్టీకరణ
మంత్రుల ఫిర్యాదులతో, రేవంత్ రెడ్డికి ఫోన్ లోనే క్లాస్ పీకిన మీనాక్షి

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21

10 ఏళ్ళు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో తీవ్ర ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికే రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియాలో కోమటిరెడ్డి సోదరుడు రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఇదే వ్యవహారంపై రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా జాతీయ పార్టీల్లో వ్యక్తిగత ఎజెండాలు ఉండవు. ఎమ్మెల్యే అభ్యర్థిని నిలబెట్టాలన్నా, ముఖ్యమంత్రిని నియమించాలన్నా, తొలిగించాలన్నా అధిష్ఠానమే నిర్ణయం తీసుకుంటుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఈ సంస్కృతి ఎప్పటి నుండో ఉంది, అలాంటిది రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాత్రం రాబోయే పదేండ్లు తానే సీఎంను అని పదే పదే చెబుతున్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారంపై అసలు కాంగ్రెస్ నేతలు రుసరుసలాడుతున్నారు. ఇలా ఏకపక్షంగా ప్రకటించుకోవడం వెనుక కారణం, ఎవరిని చూసుకొని ఆ ధైర్యం అని ఆరా తీస్తున్నారు. వివరాల్లోకి వెళితే, రేవంత్ కామెంట్లు పార్టీలో మంత్రులను ఉక్కిరిబిక్కిరి చేసింది. ముఖ్యంగా కోమటిరెడ్డి, పొంగులేటి, భట్టి లాంటి వారు వచ్చే సారి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే తామే సీఎం పీఠాన్ని చేజిక్కించుకోవచ్చు అనే ఆలోచనలో ఉన్నారు. ఉన్నపళంగా రేవంత్ రెడ్డి వచ్చి నేనే 10 ఏళ్ళు సీఎం అంటూ హడావుడి చెయ్యడంతో వారికి మింగుడుపడట్లేదు. అందుకే రేవంత్ కేబినెట్ మంత్రులు దాదాపు ఐదుగురు రేవంత్ రెడ్డిపై ఫిర్యాదులు చేశారు. పదేళ్లు రేవంత్ సీఎంగా ఉంటే మేము భజన




చెయ్యాలా ? రాహుల్ అపాయింట్ మెంటే లేదు.. రేవంత్ మళ్ళీ సీఎం ఎలా అవుతాడు? సొంత ఇమేజ్ కోసం కాంగ్రెస్ పార్టీని బలి పెడితే ఊరుకోమని మంత్రులు స్పష్టం చేశారట. మళ్ళీ రేవంత్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని మీనాక్షికి గట్టిగానే చెప్పినట్లు సమాచారం. దీంతో, మీనాక్షి నటరాజన్ రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి మరీ క్లాస్ పీకినట్లు తెలుస్తుంది. ఇప్పటినుండి అయినా, నోరు అదుపులో పెట్టుకోవాలని గట్టి వార్నింగ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సీఎం పదవి పంచాయతీ ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో కాలమే సమాధానం చెప్పాలి

## అప్పటి దాకా ప్రశాంతంగా ఉన్న గ్రామం వరుసగా ఒకరి తరువాత ఒకరు చనిపోతున్నారు ఆగని మరణాలు గ్రామానికి కీడు సోకిందని అక్కడి ప్రజలంతా వనవాసం

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21

సృష్టికి ప్రతి సృష్టి జరుగుతున్న ఈ ఆధునిక కాలంలో కూడా పల్లెలు మూఢనమ్మకాల మత్తులో జోగుతున్నాయి.. మూఢ నమ్మకాలతోనే అన్ని సమస్యలు తొలగిపోతాయనే నమ్మకం నానాటికీ మరింత పెరిగిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది.. వరస మరణాలతో గ్రామానికి కీడు సోకిందని.. వర్షాలు కురవడం లేదని ఆ గ్రామస్తులు ఏం చేశారో తెలుసుకోవాలంటే ఈ కథనం చదవాల్సిందే.

శాలిగౌరారం మండలం తక్కెళ్లపహాడ్ గ్రామం.

ప్రకృతి ఒడిలో గ్రామస్తుల జీవనం హాయిగా సాగిపోతున్నది.. ఈ క్రమంలో ఊరిలో జనం ఉన్నపళంగా ఒకరి తర్వాత మరొకరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఒకరు మృతి చెందగా, అతడి దశదినకర్మ పూర్తికాక ముందే మరొకరు మృతి చెందడం రెండు నెలలుగా జరుగుతోంది. దీంతో ఎందుకు చనిపోతున్నారో తెలియకపోతే గ్రామస్తులు ఆందోళన చెందారు. దీనికి తోడు ఆశించిన వర్షాలు లేకపోవడంతో మరింత భయాందోళనకు గురయ్యారు. వానాకాలం సీజన్ ప్రారంభంలో పత్తితోపాటు మెట్టపంటలను కూడా గ్రామస్తులు సాగు చేశారు. అయితే వర్షాలు లేక విత్తిన పత్తి విత్తనాలు మొలకెత్తక.. రెండు మూడుసార్లు విత్తారు. భూగర్భ జలాలు అడుగంటి నారుమళ్లు ఎండిపోతున్నాయి. ఒకవైపు వరస మరణాలు, మరోవైపు వర్షాలు రాకపోవడంతో ఏం చేయాలో తెలియక గ్రామస్తులు తలలు పట్టుకున్నారు. చేసేదేమిలేక చివరకు గ్రామస్తులంతా కలిసి ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పెద్దలు నకిరేకల్ లోని ఓ స్వామీజీని కలిశారు. గ్రామంలో వరుస మరణాలు సంభవించడం.. వర్షాలు కురవకపోవడానికి కీడే కారణమని చెప్పారు. కీడు పోవాలంటే గ్రామస్తులందరూ ఊరు విడిచి వెళ్లి.. ఓ ప్రాంతంలో కీడు వంటలు వండుకోవాలని.. స్వామీజీ గ్రామస్థులకు సూచించారు

దీంతో గ్రామస్తులంతా ఊరు విడిచి ఒక్కరోజు



వనవాసానికి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. అందరూ ఊరు విడిచి వెళ్లాలని, గ్రామంలో ఒక్కరు కూడా ఇంట్లో పొయ్యి వెలిగించొద్దని, కిరాణ, మద్యం బెల్టు దుకాణాలు తెరవొద్దని, కోళ్లు, మేకలను కోయొద్దని దండోరా వేయించారు. ఊరు విడిచి వెళ్లకున్నా, దుకాణాలు తెరిచినా రూ. 5 వేలు, గ్రామంలో కోళ్లు, మేకలు కోసి మాంసం విక్రయిస్తే రూ. 10 వేలు జరిమానా విధిస్తామని దండోరా వేయించారు. ఇంకేముంది అందరూ ఉదయం 6 గంటలకు..ఇళ్లకు తాళం వేసి..పొలం బాట పట్టారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి వనవాసానికి వెళ్లారు. సాయంత్రం చీకటి పడేంత వరకు అక్కడే గ్రామస్తులంతా కుటుంబ సభ్యులతో కలిసి కీడు వంటకాలను వండుకొని తిన్నారు

ఎవరు కూడా మధ్యలో మళ్ళీ గ్రామంలోకి వెళ్ళకుండా పొలాల వద్దనే గడిపారు. కీడు సోకడం వల్ల గ్రామంలో ఒకరి తర్వాత ఒకరు చనిపోతున్నారని.. వర్షాలు కురవడం లేదనీ.. కీడు పోవాలంటే గ్రామాన్ని విడిచి కీడు వంటలు చేసినట్లయితే ఆ పీడ పోతుందని తెలియడంతో గ్రామాన్ని వదిలి వచ్చామని స్థానికులు చెబుతున్నారు.. గతంలో ఇదే మాదిరిగా గ్రామానికి కీడు సోకితే కీడు వంటలు చేసి వనవాసం వచ్చామని.. అప్పుడు బాగానే జరిగిందని వివరించారు.

# చూడడానికి సాఫ్ట్వేర్ ఉద్యోగుల లాగా ఉన్నారు అనుకుంటే పొరపాటే.....

ట్విస్ట్ మీద ట్విస్ట్...థ్రిల్లర్ సినిమా ను మించి....
ఏపీ లో విశాఖలో చోరీ..తెలంగాణ లోని మలక్ పేటలోహత్యా
పోలీసులు తీగ లాగితే కదిలిన నేర చరిత్ర.
క్రైం స్టోరీ ని మించికాదు కాదు అంతకు మించి.
ఈ స్టోరీ చదవాల్సిందే మరీ!

హైదరాబాద్ దివాస్ న్యూస్ జూలై 21

విశాఖపట్నం షీలా నగర్లో ఈనెల 12 అర్ధరాత్రిభారీ చోరీ జరిగిన సంగతి తెలిసిందే. వెంకటేశ్వర కాలనీలోని ఎల్ఐసీ ఉద్యోగి శ్రీనివాస్ ఇంట్లోకి చొరబడిన దొంగలు.. కోటి విలువైన కిలో వరకు బంగారం, 3 కిలోల వెండి, రూ. 20 లక్షల నగదు, ఏడు వాచీలు, పెళ్లి పట్టు చీరలు ఎత్తుకెళ్లారు. చోరీ సమయంలో ఆ ఫ్లోర్ లోనే ఉన్న మిగతా మూడు ఫ్లాట్ల తలుపులకు బయట నుంచి గడియ పెట్టేసారు దొంగలు. శ్రీనివాస్ కుమార్తెకు అక్టోబర్లో వివాహం ఉన్నందున ఆభరణాల తయారీకి బంగారం, వెండి లాకర్ నుంచి తెచ్చి ఇంట్లో పెట్టినట్లు బాధితులు తెలిపారు. ఫ్లాట్ డోర్లు కిటికీలకు పాలిషింగ్ చేయిస్తున్నారు. వాసన వస్తోందని.. అపార్ట్మెంట్ కింద ఫ్లోర్లో తెలిసన వాళ్లింట్లో నిద్రించడానికి వెళ్లారు. ఈ విషయం తెలుసుకొన్న దొంగలు అపార్ట్మెంట్లోకి చొరబడి.. చేతివాటం చూపించారు. ఎదురుగా ఉన్న ఫ్లాట్లకూ బయట నుంచి గడియ వేసి చోరీకి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారురు. సీసీ ఫుటేజీని పరిశీలించారు. ముగ్గురు దొంగల ముఠా ఈ పని చేసినట్టుగా ప్రాథమికంగా గుర్తించారు. చోరీ అనంతరం నిందితులు షీలా నగర్ నుంచి దువ్వాడ ఆ తర్వాత అనకాపల్లి వైపు వెళ్లినట్టు ప్రాథమికంగా గుర్తించారు.

మలక్ పేటలో హత్య..

జులై 15న మలక్ పేటలో సీపీఐ నేత చందు నాయక్ హత్య జరిగింది. వాకింగ్కు వెళ్లిన చందు యాదవ్పై కాల్పులు జరిపి హత మార్చారు. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేసిన పోలీసులు క్లూస్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ పర్యవేక్షణలో సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేశారు. సీసీ కెమెరాలు, మొబైల్ టవర్ లొకేషన్ ఆధారంగా జులై 18న నెల్లూరు జిల్లా కావలిలో అర్జున జ్ఞాన ప్రకాశ్, రాంబాబును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద పెద్ద మొత్తంలో బంగారు ఆభరణాలు, నగదు ఉన్నట్లు గుర్తించారు. జులై 19న రాజేశ్, ప్రశాంత్, ఏడుకొండలును జనగామ వద్ద అదుపులోకి తీసుకున్నారు.




అయితే.. పట్టుబడ్డ నిందితుల వద్ద భారీగా బంగారం, నగదు ఉండడంతో విచారించేసరికి విశాఖ చోరీ కేసు లింకు బయటపడింది. చందు నాయక్ హత్య కేసులో అర్జున జ్ఞాన ప్రకాశ్, రాంబాబు.. విశాఖ చోరీ కేసులో నిందితులుగా ఉన్నారు. ఈనెల 12 అర్ధరాత్రి.. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతానికి చెందిన పాత నేరస్థుడు నగేష్, నెల్లూరు ప్రాంతానికి చెందిన జ్ఞాన ప్రకాష్, రాంబాబు కలిశారు. ముగ్గురు కలిసి షీలానగర్లోని ఇంట్లో చోరీ చేశారు. ఆ సమయంలో అదే ఫ్లోర్లో ఉన్న మిగతా ఫ్లాట్ల తలుపులకు బయట నుంచి గోళ్లెం పెట్టేసారు. అర్ధరాత్రి 12:30 కు అపార్ట్మెంట్లోకి ఎంటర్ అయిన ఈ ముగ్గురు దొంగలు.. గంటపాటు అక్కడే ఉండి పని ముగించుకుని ఒంటి గంటకు తిరిగి బైక్పై పారిపోయారు. ఈ దృశ్యాలన్నీ సీసీ కెమెరాలో రికార్డయ్యాయి.

కాకినాడ జైల్లో కలుసుకున్న ఆ ముగ్గురు..

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ప్రాంతానికి చెందిన చిటికెల నాగేశ్వరరావు పాత నేరస్థుడు. కాకినాడ జైల్లో నెల్లూరుకు చెందిన నగేష్కు జ్ఞాన ప్రకాష్, రాంబాబుకు పరిచయమయ్యాడు. ముగ్గురు కలిసి విశాఖలోని షీలా నగర్లో ఇంటిని కొల్లగొట్టారు. ముగ్గురు వాటాలు వేసుకోగా నగేష్ లోకల్ గానే ఉండిపోయాడు. జ్ఞాన ప్రకాష్, రాంబాబు హైదరాబాద్కు వచ్చారు. అక్కడ మిగతా సుఫారీ సుచ్చుకుని జులై 15వ తేదీ ఉదయాన్నే మలక్పేటలో చందు నాయక్ హత్యలో ఈ ఇద్దరు పాల్గొన్నారు. కారుపై పోలీసులకు లభించిన జ్ఞాన ప్రకాష్ ఫింగర్ ప్రింట్ సాయంతో పోలీసులు సులువుగా నిందితులను ట్రాక్ చేయగలిగారు. విశాఖలో భారీ చోరీ చేసిన నిందితులే.. హైదరాబాద్ మలక్పేట మర్డర్ కేసులో సభ్యులుగా ఉండడం ఇప్పుడు రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.

## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం నూతనంగా ఎన్నుకోబడ్డ మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ గా వేల్పుల రాజేశం

మంచిర్యాల జిల్ల నివాస్ న్యూస్ జూలై 21

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ యస్సి ఎస్టీ ఉద్యోగ సంక్షేమ సంఘం (621/2014) కంపెనీ నాయకులు ఆనందం, అంగరంగ వైభవంగా ఎన్నుకున్న ప్రెసిడెంట్, కుమారస్వామి, జనరల్ సెక్రటరీ వరంగల్లు వారి ఆధ్వర్యంలో మంచిర్యాల సర్కిల్ సర్వసభ్య సమావేశం, బెల్లంపల్లి చౌరస్తా మంచిర్యాల లో నిర్వహించబడింది. ఇట్టి కార్యక్రమానికి మంచిర్యాల మరియు బెల్లంపల్లి డివిజన్ల యస్సి, ఎస్టీ ఉద్యోగులు, ఆర్టిజన్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నుకోబడింది. మంచిర్యాల జిల్లా ప్రెసిడెంట్ గా వేల్పుల, రాజేశం, ఏడిఈ, సెక్రటరీ గా పసరకొండ శ్రీనివాస్, ఏ ఏ ఓ, ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమానికి జిల్లా



సూపరింటెండెంట్ ఇంజనీర్, జెడ్. ఉత్తమ్, బి. రాజన్న, డి,/ఒపీ/బిల్లంపల్లి కైసర్, డి,/ఒపీ/ మంచిర్యాల కు హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియచేశారు.

## భార్య చేతిలో మరో భర్త బలిసాంబారులో విషం కలిపి చంపిన అర్ధాంగి!

తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో దారుణం
వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భార్య ఘాతుకం
భర్తను సాంబారులో విషం కలిపి హతమార్చిన వైనం
మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో భార్య, ఆమె ప్రియుడు అరెస్ట్
దేశ వ్యాప్తంగా భర్తలను హతమారుస్తున్న భార్యల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది.
ఈ మధ్య కాలంలో ఈ ఘటనలు మరింత ఎక్కువయ్యాయి.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21

తాజాగా తమిళనాడులో ఇదే కోవకు చెందిన ఘటన మరొకటి చోటుచేసుకుంది. తమిళనాడులోని ధర్మపురి జిల్లాలో దారుణం జరిగింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఓ భార్య తన భర్తను సాంబారులో విషం కలిపి హతమార్చింది.

పూర్తి వివరాల్లోకి వెళితే.. ధర్మపురి జిల్లా అరూర్ పరిధిలోని కీరైపట్టి గ్రామానికి చెందిన రసూల్ (35)కు భార్య అమ్ముబీ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రసూల్ ఓ ప్రైవేట్ కంపెనీలో డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే, కొన్ని రోజుల క్రితం అతడు ఉన్నట్టుండి వాంతులు చేసుకొని, స్పృహ కోల్పోవడంతో కుటుంబ సభ్యులు సేలంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఆసుపత్రిలో వైద్యులు రసూల్ రక్త నమూనాలను పరీక్షించి పురుగుమందు అవశేషాలు గుర్తించారు. దీంతో అతని కుటుంబీకులు భార్య అమ్ముబీపై అనుమానంతో ఆమె వాట్సాప్ చాట్ను పరిశీలించారు. దాంతో ఆమె స్థానికంగా సెలూన్



షాప్ నడిపిస్తున్న లోకేశ్వరన్తో చాటింగ్ చేసినట్లు గుర్తించారు.

అందులో.. నువ్వు ఇచ్చిన విషయం ముందు దానిమ్మ జ్యూస్లో కలిపా. దాన్ని నా భర్త తాగలేదు. దాంతో ఆహారంలో కలిపి తినిపించా అని అమ్ముబీ పేర్కొంది. ఈ క్రమంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రసూల్ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అమ్ముబీ, లోకేశ్వరన్లను శనివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.

## మృతులకు ఉభయసభల నివాళులు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21

పహల్గామ్ ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయసభల నేతలు నివాళులర్పించారు. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీల ప్రమాణస్వీకారం చేశారు. 'ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్సభలో విపక్షాలు ఆందోళనలు చేయడంతో సభలో గందరగోళం నెలకొంది. ప్రతిపక్ష ఎం.పీలు నిరసన విరమించాలని స్పీకర్ ఓంబిర్లా విజ్ఞప్తి చేసినా.. వారు వినిపించుకోకపోవడంతో మధ్యాహ్నం 12 గంటల వరకు సభ వాయిదా వేశారు.

## కూలిన విమానం. 9 మంది మృతి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో విమానం కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి చేరింది. మరో 100 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో ప్రస్తుతం సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. కాగా ఢాకాలో మైల్స్టోన్ పాఠశాలపై ఎయిర్ ఫోర్స్కు చెందిన యుద్ధ శిక్షణ విమానం కూలింది. ప్రమాద సమయంలో విద్యార్థులు స్కూళ్లోనే ఉండడంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

## ప్రభుత్వ భూమి కబ్జాకి గురిఅయినదని వ్యక్తి అర్ధనగ్నంగా వినూత్న నిరసన

జనగాం జిల్లా నివాస్ న్యూస్

జూలై 21 పాలకుర్తి మండల ముత్తారం గ్రామానికి చెందిన భూమడ్డ పెద్దాపురం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఫ్లెక్సీ కట్టి అర్ధనగ్నంగా వినూత్న నిరసన ముత్తారం గ్రామంలోని కోమటి చెరువు మరియు బ్రాహ్మణ కుంట కబ్జాకి గురిఅయినదని, కబ్జా కావడంతో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లడానికి బాట లేదని ఆవేదన అధికారులకి విన్నపించిన ఏ అధికారి పట్టించుకోవడం లేదని ఆవేదనతో వినూత్న నిరసన. ఎప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కబ్జాకి గురి అయిన



భూమిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని డిమాండ్.


# మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం భూపతి పేట క్రాస్ భీముని పాదం వాటర్ ఫాల్స్ కి వెళ్లి దారి లో రాళ్ళ వాగు బ్రిడ్జి నిర్మాణం పనులు అసంపూర్తిగా , నిర్లక్ష్యం చేయడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జిల్లా 21**

పైన కనబడే ఫోటోలు సీతానగరం రోడ్డుపై బ్రిడ్జి నిర్మించినారు సెంట్రింగ్ బదులుగా మట్టితో పోసి 15 రోజుల క్రితం స్లాపేసి మట్టి తీయకపోయేసరికి పొలాలు మొత్తం మునిగిపోయినాయి ఇది రైతులకు మేలు చేస్తారని కల్వర్టు వేస్తే కాంట్రాక్టర్ నెగ్లెక్ట్ వల్ల పొలాలు పూర్తిగా మునిగిపోతున్నాయి దయచేసి దీనిని కల్వర్టు మట్టి తొందరగా తీపించగలరని అధికారులని కోరుచున్నాము

# ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్కడ్ రాజీనామా.




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 21**

ఉపరాష్ట్ర పతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కర్ తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం (జులై 21) తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపించారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు కృతజ్ఞతలు తెలిపారు. జగదీప్ ధన్కడ్ 2022 జులై 16 న ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

రైతు కుటుంబంలో పుట్టి.

1951 మే 18న రాజస్థాన్‌లోని కితానా అనే మారుమూల గ్రామానికి చెందిన సాధారణ రైతు కుటుంబంలో జగదీప్ జన్మించారు. చిత్తోడ్ ఘఢ్ సైనిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్య అభ్యసించిన ఆయన. జైపూర్ రాజస్థాన్ యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్బీ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. జనతాదళ్ తరపు నుంచి 9వ లోక్‌సభ ఎన్నికల్లో ఝుంఝును స్థానం నుంచి జగదీప్ ధన్?కర్ ఎంపీగా విజయం సాధించారు. 1993లో కిషన్ ఘడ్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2003లో ఆయన బీజేపీలో చేరారు. 2019లో కేంద్రం జగదీప్ ను బెంగాల్ గవర్నర్ గా నియమించింది.

సుప్రీంకోర్టు లాయర్

జగదీప్ ధన్‌కర్ రాజస్థాన్ హైకోర్టు బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్‌గా విధులు నిర్వహించారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్‌లో మెంబర్‌గా వ్యవహరించారు. కొన్నాళ్ల పాటు సుప్రీం కోర్టులోనూ పని చేశారు.

# ఇవాళ బోనాల పండుగ సెలవు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

బోనాల పండుగ పురస్కరించుకొని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలకు పబ్లిక్ హాలిడే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బోనాలను రాష్ట్ర పండగగా గుర్తించి ఏటా ఘనంగా బోనాల వేడుకలు నిర్వహిస్తోన్న విషయం తెలిసిందే. ఆదివారం హైదరాబాద్ నగరంలోని పలు చోట్ల అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# నకిలీ ఎలక్ట్రికల్ పరికరాలు అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు




**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 21**

వరంగల్ నగరం లో ఎలక్ట్రికల్ వైర్ లు స్విచ్ లు ఇతర సామాగ్రి అన్ని డూప్లికేట్ సరుకులు అమ్ముతున్న పలు మర్వాడీ దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ సిబ్బంది రైడింగ్ చేసి లక్షల రూపాయలు సరుకులు స్వాధీనం చేసుకున్నారు

# గాజువాక లో పెడగంట్యాడ క్రిస్టియన్ ఎం ఆర్ ఓ హిందూ దేవాలయం పై దాడి



**విశాఖ జిల్లా నివాస్ న్యూస్ జులై 21**

గాజువాక దగ్గర బోనోజీ తోట వాంబే కాలనీ కొండపైన పైన వెలసిన గరు డాద్రి కొండపైన వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి కొండపైన భక్తులను కొట్టి కొండమీద గుడిని గునపము తో కొండమీద గుడిని పొడవడానికి వచ్చిన వారితో ఆలయ ధర్మకర్త పోరాటం పెద్దగంట్యాడ ఎం ఆరో వో క్రైస్తవ మతానికి చెందిన కారణం గా 30 మంది రెవిన్యూ సిబ్బందిని పంపించి గుడిని గునపం తో కులగొట్టాలని చాలా రోజుల నుండి ప్రయత్తిస్తుంది. ఆ ఏరియాలో ఉన్న ఒక క్రిస్టియన్ వ్యక్తి మాటలు బేస్ చేసుకొని చాలా చర్చిలకి కట్టుకోడానికి అవకాశం ఇచ్చి ఇపుడు హిందూ దేవాలయం మీద దాడికి ప్రయత్నం చేస్తుంది. ప్రభుత్వాలు మారిన కూడా హిందువుల మీద దాడి మాత్రం ఆగట్లేదు... అలాంటి వారి వలన ప్రభుత్వలకి చెడ్డ పేరు వస్తుంది. ఈ విషయాన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు కి, మరియు డీప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ వరకు చేరాలని, బీజేపీ అధ్యక్షులు మాధవ్ కి చేరాలని ఒక హిందువులు కోరుచున్నాను.


# గుంటూరు ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కామెంట్స్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 21**

ఏపీ లిక్కర్ స్కామ్ లో ఎంత మందికి లింకులు ఉన్నాయో బయటకు వస్తాయి గత5సం. లు వైసీపీ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అడుకొని, ప్రజల ప్రాణాలు నిట్టనిలువునా తీశారు సిట్ దర్యాప్తు చేస్తుంది...లిక్కర్ స్కామ్ లో ఎవ్వరిని వదిలే ప్రసక్తి లేదు తెలంగాణ ప్రభుత్వం తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగులు జలాలు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాము. ఈ విషయంలో ఎవ్వరు ఎమోషన్స్ తో వ్యవహరించకుండా రైతులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించాము ప్రభుత్వ వైద్యశాల పనిచేసే వైద్యులు సమయానికి ఆసుపత్రిలో ఉండకపోతే వారికి మెమో కూడా జారీ చేస్తున్నాము విదేశాలలో వైద్య విద్యను అభ్యసించిన వారికి ఎన్ ఎం సి గైడ్ లైన్స్, కోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి వారికి త్వరలోనే తగు న్యాయం చేయడానికి సిద్ధంగా ఉన్నాము.

# వివేకా హత్య కేసులో మూడు అంశాలపై సీబీఐ అభిప్రాయం కోరిన సుప్రీం ధర్మాసనం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 21**

సీబీఐ అభిప్రాయం చెప్పాక అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారిస్తామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు.. ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సీబీఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలన్న ధర్మాసనం.. ఏపీ ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో వేసిన క్లోజర్ రిపోర్టుపైనా అభిప్రాయం కోరిన సుప్రీం... క్లోజర్ రిపోర్టుపైనా సీబీఐ అభిప్రాయాన్ని కోరిన సుప్రీంకోర్టు ధర్మాసనం... కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏకకాలంలో కొనసాగించే అవకాశం ఉందా? - ఏకకాలంలో కొనసాగించే అవకాశం ఉందా అని కూడా సీబీఐ అభిప్రాయాన్ని కోరిన ధర్మాసనం.. అవినాష్ రెడ్డితో పాటు పలువురు నిందితులకు తెలంగాణ హైకోర్టు గతంలో బెయిల్ మంజూరు..తెలంగాణ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసిన సీబీఐ సునీత..జస్టిస్ ఎం.ఎం.సుందరేష్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ.. బెయిల్ పై ఉన్న నిందితులంతా సాక్షులను ప్రభావితం చేస్తున్నారన్న సునీత న్యాయవాది.. సునీత తరఫున వాదించిన సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ లూథ్రా...ఏప్పీ ప్రభుత్వం వేసిన క్లోజర్ రిపోర్టును పరిగణలోకి తీసుకోవాలన్న సిద్ధార లూథ్రా సీబీఐ అధికారి రాంసింగ్, సునీత దంపతులపై దాఖలైన కేసులో ఏపీ ప్రభుత్వం క్లోజర్ రిపోర్టు.

# టిపి కోటలో 'నో బ్యాక్ బెంచ్'



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నాగలాపురం (తిరుపతి జిల్లా) : 'యు' ఆకారంలో బెంచీలను అమర్చి వినూత్నంగా కేరళ తరహా విద్యాబోధనకు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం టిపి కోట ప్రభుత్వ మోడల్ ప్రాథమిక పాఠశాల శ్రీకారం చుట్టింది. 'యు' షేప్‌తో విద్యార్థుల్లో సమానత్వ భావన పెంపొందుతుందని, మెరుగైన ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయులు వి వెంకటరమణ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ఇటీవల వినేశ్ విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన మలయాళ సినిమా 'స్థానార్థి శ్రీకుట్టన్' క్లైమాక్స్' సీన్ స్ఫూర్తితో తొలుత కేరళలోని కొల్లం జిల్లాలోని రామవిలాసం ఒకేషనల్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో అక్కడి అధికారులు ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని ప్రారంభించారు.

# పర్యావరణానికి పెనుముప్పు

## ఇసుక మాఫియా రవాణా బీభత్సం..! రైతులు నష్టమే





**వెంకటాపురం/వాజేడు/చర్ల నివాస్ న్యూస్ జూలై 20:**

మండలాల్లో 60 పైగా ఇసుక ర్యాంపుల ద్వారా రెక్కలు లేని రాక్షస తవ్వకాలు..!

విపరీతంగా ఓవర్ లోడ్ చేసిన లారీలతో ప్రజల ప్రాణాలు ప్రమాదంలో..!

వరంగల్ జిల్లా దక్షిణ మండలాల్లో జరిగిన ఇసుక రవాణా దుశ్చర్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. పిట్టా శ్రీనివాసరెడ్డి – సుప్రీం కోర్టు న్యాయవాది, భారతీయ జనతా పార్టీ లీగల్ సెల్ జాతీయ నాయకులు – ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, చట్టాలను ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ అక్రమ తవ్వకాలపై ఉన్నత న్యాయస్థానాలకు వినతిపత్రాలు పంపినట్లు తెలిపారు.

పర్యావరణ నాశనం – ప్రజలకు అపాయం

వెంకటాపురం, వాజేడు, చర్ల మండలాల్లో మొత్తం 60కి పైగా ఇసుక ర్యాంపులు పనిచేస్తున్నాయి. వీటిలో పగలు రాత్రి తేడా లేకుండా భారీ యంత్రాలతో తవ్వకాలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణ గైడ్‌లైన్లను తుంగలో తొక్కుతున్నారని పిట్టా శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.

ఇసుక రవాణా కోసం వేల లారీలు ఒకేసారి రోడ్లపైకి వచ్చి, సుమారు 40 కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేయడం వల్ల రైతుల పంట పొలాలు నాశనమవడం, రహదారులు దెబ్బతినడం, ట్రాఫిక్ జామ్‌లతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధిక వేగంతో ప్రయాణించే లారీలు ప్రజల ప్రాణాలను బలితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

చట్టానికి వ్యతిరేకంగా మాఫియా దౌర్జన్యం

రాష్ట్ర ప్రభుత్వం శ్రామికులతో మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలన్న నిబంధనను కూడా విస్మరించిందని, రాత్రిపూట తవ్వకాలు నిషేధించడంతో పాటు గరిష్ట లోడ్ పరిమితికి అతీతంగా లారీలను నడపడం నేరమని గుర్తుచేశారు. అయినప్పటికీ, మాఫియా బృందాలు నిబంధనలకు వ్యతిరేకంగా సాగిస్తున్న అక్రమ రవాణా ద్వారా వేల కోట్ల రూపాయల ఆదాయం దోచుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి భంగం కలిగిస్తున్నాయన్నారు.

న్యాయ వ్యాసంగానికి నివేదికలు – నాన్ బెయిలబుల్ కేసుల డిమాండ్

ఈ విషయంపై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కి, హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ కి, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్ జి టి) చైర్మన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవత్సవ కి పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రత్యేక నివేదికలు పంపినట్లు తెలిపారు.

పవిత్ర గోదావరి పరివాహక ప్రాంతంలో 100 అడుగుల లోతులో తవ్వకాలు జరిపి, లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను నిల్వచేసి హైదరాబాద్ వంటి నగరాలకు రవాణా చేస్తున్నదీ మాఫియా. పేద రైతులకు అన్యాయం చేస్తున్న ఈ ముఠాలపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇసుక తవ్వకాలు అభివృద్ధికి అవసరమైనవే అయినా, అవి పర్యావరణ పరిరక్షణను ఉల్లంఘించకుండా, ప్రజలకు హాని కలిగించకుండా, వ్యవసాయాన్ని నాశనం చేయకుండా జరిగేలా నియంత్రణ అవసరం. అధికారుల బేఖాతిరీ, మాఫియా లాలస వల్ల చట్టాలు నిర్వీర్యమవుతున్నాయి. ఇది ఒక సామాజిక నేరం మాత్రమే కాదు – ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. తక్షణమే చర్యలు తీసుకోకపోతే రాబోయే తరాలకు ఇది మరింత భయంకరంగా మారే ముప్పు.


# కళ్ళు తెరిచిన అధికార యంత్రాంగం.!

**ముత్యాలమ్మ గుడి పక్కన గ్యాస్ గోదాం**

**ప్రభుత్వం స్పందించింది!" - బాధితుల భరోసా ఇచ్చింది.**

**పల్నాటి బజారులో నివసిస్తున్న సరోజిని, వెంకటరావు, సత్యమ్మ, కిషోర్ తదితరులు ఇలా తెలిపారు:**


**పత్రికల్లో పేర్ల గందరగోళం - వాళ్లకు సంబంధంలేని వ్యవహారం**



**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ జూలై21:**

ఇటీవలి పత్రికల ప్రచురణల్లో వాసం సరోజిని, వాసం కుమారస్వామి, జె. వెంకన్న, ఎస్. కుమారి, వై. ప్రసన్న, బి. స్వామి వంటి వారి పేర్లు గ్యాస్ గోదాం వ్యతిరేకతలో పేర్కొనబడ్డాయి. అయితే వారంతా కేవలం రోడ్డుకు సంబంధించిన సమస్యపై సంతకాలు పెట్టారని, గ్యాస్ గోదానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అనవసరంగా అపవాదులు వచ్చినందుకు, పత్రికల్లో వాళ్ల పేర్లు తప్పుడుగా వచ్చాయని బాధితులు పేర్కొన్నారు . "ప్రమాదాన్ని మొగ్గలోనే తుంచేసి విధంగా – ప్రభుత్వం తక్షణమే స్పందించింది!"

# బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 21**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా. ఓటు బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారు భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు?" అని రామచంద్రరావు ప్రశ్నించారు.

# గ్రామీణాభివృద్ధిలో నాబార్డుది కీలకపాత్ర

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో నాబార్డు ప్రధాన పాత్ర పోషిస్తోందని సహకారశాఖ కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్ బాబు ఎ తెలిపారు. విజయవాడలోని నాబార్డు ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నాబార్డు 44వ వ్యవస్థాపక దినోత్సవంలో పాల్గొని ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధిలో ప్రతి దశలోనూ నాబార్డు సహకారం ఉందన్నారు. సహకార రంగాన్ని ఆధునీకరించడంలోనూ, డిజిటలైజేషన్ చేయడంలోనూ నాబార్డు కీలకపాత్ర పోషించిందని తెలిపారు. రాజధాని అమరావతిలో నాబార్డు కేంద్ర కార్యాలయానికి అవసరమైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిం దన్నారు. ఇప్పటికే పిఎసిఎస్‌లను కంప్యూటరీకరిం చామని, రాబోయే రోజుల్లో ఇ-ఆడిటింగ్ ప్రక్రియ అమలు దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నాబార్డు ప్రాంతీయ కార్యాలయ జిఎం ఎంఆర్ గోపాల్ మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నాబార్డు రూ.42,842 కోట్ల రుణాలు మంజూరు చేసిందన్నారు. నాబార్డు రాష్ట్ర వ్యాప్తంగా మౌలిక సదుపాయాలు, సంస్థ అభివృద్ధికి మద్దతునిస్తుందన్నారు. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నంద్యాల జిల్లాల్లో కొత్తగా డిడిఎం కార్యాలయాలను ప్రారంభించినట్లు చెప్పారు. ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ ఎఐ బషీర్, ఎస్ఎల్‌బిసి కన్వీనర్ సివిఎన్ భాస్కరరావు, ఆప్‌కాబ్ ఎమ్‌డి ఆర్ శ్రీనాథ్‌రెడ్డి ప్రసంగిస్తూ.. నాబార్డు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా రూట్స్ ఆఫ్ ఛేంజ్ షార్ట్ డాక్యుమెంటరీ విడుదల చేశారు. నిధి పత్రిక, వాటర్ షెడ్ ప్రాజెక్టుల కేస్ స్టడీస్‌ను విడుదల చేశారు.

# స్కూల్లో టీచర్ గా మారిన ఎమ్మెల్యే

అల్లూరు మండలం నార్త్ మోపూరు పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపిన ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ జూలై 21**

నెల్లూరు జిల్లాఅల్లూరు మండలం నార్త్ మోపూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు శుక్రవారం సందర్శించారురోజా పూలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన విద్యార్థులు,ఉపాధ్యాయులు.విద్యార్థులను స్కూల్లో భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే.. ప్రతి విద్యార్థిని పైకి లేపి జీవితంలో ఏమవుతారు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..సార్ మేము పోలీస్ అవుతాము,మేము డాక్టర్ అవుతామని ఎమ్మెల్యేకి చెప్పిన విద్యార్థులు..విద్యార్థుల మాటలకు ఆనంద వ్యక్తం చేసిన ఎమ్మెల్యే.. తల్లికి వందనం అందిన తీరును విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు..చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే వారికి తెలిపారు.. స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపిన ఎమ్మెల్యే..

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అల్లూరు మండలం నార్త్ మోపూరు గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

ఎమ్మెల్యే కు బ్రహ్మరథం పట్టిన టిడిపి నాయకులు,గ్రామ ప్రజలు



**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ జిల్లా 21**

ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే.. సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడమే లక్ష్యం: ఎమ్మెల్యే ప్రజల సమస్యలు పై టీడీపీ యాప్ ద్వారా అప్‌లోడ్ – ప్రజలతో సెల్ఫీలు అర్హులకు సంక్షేమ పథకాలు సమయానికి అందిస్తున్నాం:ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, ఉచిత బస్సు ప్రయాణం పై వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆదేశాలతో కార్యక్రమం కొనసాగుతోంది సాధారణ కార్యకర్తల నుంచే ముఖ్యమంత్రి వరకూ ఇంటింటికీ ప్రత్యక్ష భాగస్వామ్యం ఇది ప్రజల ప్రభుత్వం, వారి ఆలోచనలకే పనిచేస్తోంది: ఎమ్మెల్యే

# ధర్మస్థల దారుణాలపై 'సిట్'




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

బెంగళూరు : దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న ధర్మస్థల మహిళల హత్యల కేసుపై ఎట్టకేలకు కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే స్థానిక పోలీసులతో ప్రాథమిక విచారణకు ఆదేశించిన ప్రభుత్వం ప్రజా సంఘాలు, బాధితుల డిమాండ్ల మేరకు ప్రత్యేక విచారణ బృందాన్ని (ఎస్ఐటి)ని నియమించింది. ప్రాథమిక విచారణ కొనసాగుతున్న వేళ సిట్ అవసరం ఏముందని హోంమంత్రి డా.జి.పరమేశ్వర్ శనివారం వ్యాఖ్యానించిన 24 గంటల్లోపే సిట్ ఏర్పాటుచేస్తూ ఆదేశాలు జారీ చేయటం గమనార్హం. ఈ దురాగతాల నిగ్గు తేల్చేందుకు ఏర్పాటైన సిట్‌కు డిజిపి (అంతర్గత భద్రతా విభాగం) ప్రణవ్ మహంతి అధ్యక్షత వహిస్తుండగా డిఐజి (నియామకాలు) ఎం.ఎన్.అనుచేత్, నగర రిజర్వ్ పోలీసు డిసిపి సౌమ్యలత, అంతర్గత భద్రత విభాగం ఎస్పీ జీతేంద్ర కుమార్ దయామ ఇతర సభ్యులుగా వ్యవహరిస్తారు. 20 ఏళ్ల నుంచి ధర్మస్థల దేవాలయ పరిసర ప్రాంతాల్లో కొంత మంది మహిళలు ఉన్నపళంగా కనిపించకపోవటం, వారిలో అత్యధికులు విద్యార్థినులుండటం, పోలీసుల రికార్డుల్లో వీరి ఆచూకీ కోసం ఫిర్యాదులు నమోదయ్యాయి.

# బీసీ హాస్టల్ ను సందర్శించిన బీజేపీ నాయకులు

ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై విచారణ చేసి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి బత్తుల శంకర్ బాబు డిమాండ్



**హుస్నాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 21**

సోమవారం రోజు హుస్నాబాద్ పట్టణంలోని బీసీ హాస్టల్ ను బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు , బీజేపీ నాయకులతోకలిసి సందర్శించి, పరిశీలించారు. విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకోని, విద్యార్థుల యొక్క గదులను, వారు ఉపయోగించుకునే మరుగుదొడ్లు పరిశీలించగా తీవ్ర దుర్గంధం వెదజల్లుతూ, దుర్వాసన వస్తుంది. ఇటీవల ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయాన్ని అక్కడున్న వంట మనిషిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లిబిబీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, బూత్ అధ్యక్షులు బొనగిరి రాజేష్ నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు బీఆర్ఎస్ కీలక నిర్ణయం



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 21**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయించారు. కోర్టు ఆదేశాల నేపథ్యంలో త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వ నిర్వహించే అవకాశం ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ సమావేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సంసిద్ధం చేయాలని పార్టీ నేతలను ఆదేశించారు జిల్లా పార్టీ అధ్యక్షులు తమ జిల్లాల్లోని ప్రతీ నియోజకవర్గ కేంద్రంలో ఈ సమావేశాలు నిర్వహించేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు ఈ సమావేశాల్లో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ మాజీ చైర్మెన్‌లు, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సీనియర్ నేతలు పాల్గొనాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీను అమలు చేయకుండా కాంగ్రెస్ చేస్తున్న మోసాలతో పాటు రేవంత్ ప్రభుత్వ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, వైఫల్యాలను గ్రామగ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు రైతుబంధు ఇవ్వకుండా అన్నదాతలకు రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో యూరియా, విత్తనాల కొరత తీవ్రంగా వేధిస్తున్నా కూడా ఈ ప్రభుత్వం ఆ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనాన్ని తెలియచేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన 20 నెలల నుంచి సాగునీటి నుంచి విద్యుత్ సరాఫరా దాకా అన్నదాతలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని చెప్పాలన్నారు. రేవంత్ ప్రభుత్వ చేతకానితనంతో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని చెప్పాలన్నారు.


# అమ్మవారి పలారం బండి మరియు తొట్టెల ఊరేగింపుల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**

ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని పటాన్‌చెరు, గంగారం, రామచంద్రపురం, ముత్తంగి, ఇంద్రకరణ్ ప్రాంతాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి పలారం బండి మరియు తొట్టెల ఊరేగింపుల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, దివ్య దర్శనం పొందారు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరాధనాస్థానం అయిన బోనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఇలాంటి పండుగల్లో పాల్గొనడం నాకు ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు ఆయురారోగ్యాలు, ఆనందసంపదలు కలగాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రుడు ముత్తంగి సందీప్ తదితరులు పాల్గొన్నారు

# వామ్మో! పగలు పనులు, రాత్రిళ్లు చోరీలు రెచ్చిపోతున్న పనులు కోసం పక్క రాష్ట్రాలు నుండి వచ్చిన స్థానికేతరులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 21**

డబ్బుల కోసం పగటి పూట పనులు చేస్తూ రాత్రుళ్లు చోరీలు చేస్తున్న స్థానికేతరులు మహిళల మెడల్లో గొలుసులు, తాళం వేసిన ఇళ్లే టార్గెట్! గుంటూరు, విజయవాడ వివిధ రాష్ట్రాల నుంచి బతుకుతెరువు కోసం వచ్చిన పలువురు నేరాలకు పాల్పడుతున్నారు. పగటి పూట పనులు చేస్తూ రాత్రుళ్లు డబ్బుల కోసం చోరీలు చేస్తున్నారు. మహిళల మెడల్లో గొలుసులు తెంచుకెళ్లడం, తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నారు. వీరు ఎక్కువగా మురికివాడల్లో ఉంటూ, ఫుట్‌ఫాత్‌లపై నిద్రిస్తూ ఈ చోరిలు చేస్తున్నారు. తాజాగా గుంటూరులో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి పలువురు నగరంలో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్న వేరే రాష్ట్రాల వారు తమ ప్రాంతాల వారికే పనిలో అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. కానీ వీరి వివరాలేవీ యజమానుల వద్ద ఉండడం లేదు. వెరసి వీరిలో చాలా మంది నేరాలకు పాల్పడి పరారవుతున్నారు. అనంతరం వీరిని పట్టుకోవడం పోలీసులకు సైతం కష్టంగా మారుతోంది. పశ్చిమ బెంగాల్ నుంచి ఎక్కువ మంది నకిలీ గుర్తింపు కార్డులతో నగరంలో వాలిపోతున్నారు. వీరిలో అత్యధికులు బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా సరిహద్దు దాటొచ్చి ఇక్కడ నేరాలకు పాల్పడి పారిపోతున్నారు.

50 వేల మంది స్థానికేతరులు విజయవాడలో నిర్మాణ రంగం, ఫ్యాన్సీ దుకాణాలు, బంగారు నగల తయారీ, హోటళ్ల, ఆటోమొబైల్, విద్యుత్తు ఉపకరణాలు, గృహాలంకరణ, మగ్గాలు, తదితర వృత్తుల్లో స్థానికేతరులు దాదాపు 50 వేల మంది పనిచేస్తున్నారు. ఇక్కడ నగల వ్యాపారం బాగా సాగుతోంది. పశ్చిమ బెంగాల్ వ్యాపారులే బంగారం కారా?నాలు నడుపుతున్నారు. వీటిల్లో బెంగాలీలనే నియమించుకుంటున్నారు. తర్వాత మహారాష్ట్ర వారూ ఉన్నారు.

మగ్గాలపై డిజైన్లు వేసే పనుల్లో బెంగాల్ వారు, అలాగే హోటళ్లలో కర్ణాటక వారు ఉపాధి పొందుతున్నారు. నగరం, సమీప ప్రాంతాల్లో రహదారులు, వంతెనలు, భవనాల నిర్మాణాల్లోనూ బీహార్, చత్తీస్‌గఢ్ కూలీలే అధికం. తక్కువ వేతనాలకు వీరు వస్తుండడమే కారణం. ప్లైవుడ్, వడ్రంగి, ఇళ్లల్లో ఇంటీరియర్, చలువరాతి పరిచే పనులు, మరుగుదొడ్లలో బిగింపు పనులలో రాజస్థాన్, మహారాష్ట్ర కార్మికులు పనిచేస్తున్నారు.

ఫ్యాన్సీ, ఎలక్ట్రికల్ దుకాణాలు మహారాష్ట్ర, రాజస్థాన్ వారే నిర్వహిస్తూ పనికి ఆయా రాష్ట్రాల వారినే పెట్టుకుంటున్నారు. ఆటోనగర్‌లో వాహనాల బాడీ బిల్డింగ్ యూనిట్లు, మరమ్మతుల్లో ఇతర రాష్ట్రాల వారు ఉపాధి పొందుతున్నారు. ఆటోనగర్‌లో ఓ మురికివాడలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఉపాధి పొందే వారి కాలనీ ఉంది. ఎక్కువ మంది కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల వారే ఉన్నారు.

పగలు పనులు, రాత్రుళ్లు చోరీలు : వివిధ పనులు చేస్తున్న వారిలో ఎక్కువ మంది నేరాలకు పాల్పడుతున్నారు. వీరు పగటి పూట పనులు చేస్తూ రాత్రుళ్లు డబ్బుల కోసం చోరీలు చేస్తున్నారు. వీరి వివరాలేవీ తీసుకోకుండా యజమానులు పనిలో పెట్టుకుంటున్నారు. కేవలం వేతనాలు చెల్లించి చేతులు దులుపుకొంటున్నారు. ఇతర రాష్ట్రాల వారి ఆధార్ లేదా ఓటరు కార్డులు తీసుకోవడం లేదు. వారి సమాచారాన్ని దాచడం లేదు. ప్రత్యేక గుర్తింపు కార్డుల జారీ ప్రతిపాదన అమలుకు నోచలేదు.

వన్‌టౌన్‌లో ఓ నగల దుకాణంలో పనిచేసే కార్మికుడు మూడు కిలోల బంగారం తీసుకుని కారా?నాకు బయలుదేరాడు. కారా?నాకు వెళ్లకుండా బంగారంతో స్వస్థలానికి ఉడాయించాడు. నెల కిందట వన్‌టౌన్‌లోనే ఇదే రీతిలో మరో కార్మికుడు రెండు కిలోల బంగారంతో పారిపోయాడు. వీటిపై పోలీసులకు ఫిర్యాదు ఇవ్వలేదు. దీంతో కేసు కూడా నమోదు కాలేదు.

# శ్రావణమాసం పండుగల మాసం ఏఏ పండుగలు ఉన్నాయంటే

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 21**




హిందువులు వ్రతాలకు. పూజలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. ఇక శ్రావణమాసం వచ్చిందంటే మహిళల హడావిడి అంతా ఇంతా కాదు. పూజలు.. నోములు.. వ్రతాలు చేసే నెల శ్రావణమాసమే.

ఈఏడాది (2025) విశ్వావసునామ సంవత్సరం లో జులై25 శుక్రవారం నుంచి శ్రావణమాసం ప్రారంభమవుతుంది. శ్రావణమాసం లో ఏ పండుగలు ఎప్పుడొచ్చాయో ఈ కథనంలో తెలుసుకుందాం..

దక్షిణాయంలో శ్రావణమాసానికి ఎంతో విశిష్టత ఉందని పండితులు చెబుతున్నారు. సాక్షాత్తు శ్రీమన్నారయణుడైన విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణం అనే పేరుతో శ్రావణమాసం ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే విష్ణుమూర్తి భార్య లక్ష్మీదేవికి శ్రావణమాసం అంటే ఎంతో ఇష్టమంటున్నారు పండితులు.

శ్రావణ మాసం అంటే పండుగల మాసం. వర్షరుతువుతో పరిసరాలు పచ్చగా కళకళలాడే కాలం. ఇళ్లన్ని పూజాధికాలతో శోభిల్లే కాలం. అటువంటి శ్రావణ మాసంలో వచ్చే పండుగలు, నోములు, వ్రతాలతో ఇళ్లన్నీ ఆధ్యాత్మిక శోభతో నిండిపోతుంటాయి. మహిళలు పూజలు చేస్తు భక్తి నిండిన మనస్సులో ఉంటారు. మహిళలు కళకళలాడుతుంటే ఆ ఇల్లే సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందంటారు. కాబట్టి శ్రావణ మాసం అంటే పూజలే కాదు ఆనందాల కాలం. లక్ష్మీదేవి ఇళ్లల్లో కొలువుండే మాసం. ఆమెకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం. అందుకే వ్రతాలు, నోములు నోచుకునే మహిళలు శ్రావణమాసంలో నిర్వహించుకుంటారు.

శ్రావణమాసం మొత్తం పండుగలే పండుగలు. మొదటి 15 రోజుల్లో వరలక్ష్మీ వ్రతం, నాగపంచమి, రాఖీ పౌర్ణమి వస్తే..పౌర్ణమి తర్వాత వచ్చే పాడ్యమి నుంచి అమావాస్య వరకూ కూడా ప్రత్యేక రోజులే ఉంటాయని పండితులు చెబుతున్నారు.

శ్రావణమాసం పండుగల వివరాలు ఇవే..!

- జూలై 25: మొదటి శ్రావణ శుక్రవారం
- జూలై 29: మొదటి శ్రావణ మంగళవారం
- ఆగష్టు 01 : రెండో శ్రావణ శుక్రవారం
- ఆగష్టు 03 : ఫ్రెండ్ షిప్ డే
- ఆగష్టు 05 : శ్రావణ మంగళవారం
- ఆగష్టు 08 : మూడో శ్రావణ శుక్రవారం , వరలక్ష్మీ వ్రతం
- ఆగష్టు 09 : జంధ్యాల పౌర్ణమి... రాఖీ పండుగ
- ఆగష్టు 12 : మూడో శ్రావణ మంగళవారం
- ఆగష్టు 15 : నాలుగో శ్రావణ శుక్రవారం
- ఆగష్టు 16: కృష్ణాష్టమి
- ఆగష్టు 19 : నాలుగో శ్రావణ మంగళవారం
- ఆగష్టు 22: ఆఖరి శ్రావణ శుక్రవారం
- ఆగష్టు 23 శనివారం పోలాల అమావాస్య తో శ్రావణమాసం ఆఖరి రోజు
- ఆగష్టు 24ఆదివారం నుంచి బాధ్రపదమాసం ప్రారంభం.

# ప్రభుత్వ నిర్లక్ష్యంపై అర్ధనగంగా నిరసన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా : మున్సిపల్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్–ఎంప్లాయిూస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారమూ జోరువానలోనూ కొనసాగింది. నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె 9వ రోజు, పారిశుధ్య కార్మికుల సమ్మె 6వ రోజుకు చేరింది. మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో నాయకులు మాట్లాడుతూ ఆప్కాస్ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలకు అధికారం ఇవ్వాలనే ప్రతిపాదనలు ఉపసంహరించాలన్నారు. పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, వయో పరిమితి 62 ఏళ్లకు పెంచాలని, 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలను అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఎక్స్రేషియా రూ.5 లక్షల నుంచి 7 లక్షలకు పెంచాలని, మట్టి ఖర్చులకు రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు జీఓ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని కోరారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి స్పందించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ వేతనాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, నాయకులు, కార్మికులు షేక్ చిన్న అల్లాబక్షు, సోమశేఖర్, కె.శ్రీను, బాలాజీసింగ్, బి.శ్రీను, కిరణ్కుమార్, మురళి, సామ్రాజ్యం, వెంకట్, వాసు, ఖాదర్, గౌస్, మాలిక్, సురేష్, రంగనాయకులు, కోటేశ్వరావు, షేక్ ఖాన్, సాల్మన్, వీరకుమార్, మల్లయ్య, యోహాన్, ఏసు, జీవరత్నం, విజయలక్ష్మి, ప్రసాద్, నరసింహారావు, జాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి–పిడుగురాళ్ల : స్థానిక సమ్మె శిబిరం నుండి బ్యాంక్ సెంటర్, సినిమాలు సెంటర్, గంగమ్మ గుడి, హైలాండ్




సెంటర్, జానపాడు రోడ్డులో అర్ధనగంగా భారీ ర్యాలీ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను రోడ్డు మీదకు నెట్టిందని, వారి సమస్యలు పరిష్కరించడానికి ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలనువిస్మరించిందని మండిపడ్డారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న చెప్పులు, సబ్బులు, నూనెలు, యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, కోరారు. కార్యక్రమంలో కార్మికులు మధుబాబు, రత్నకుమార్, నాగుర్, మొగిలి నాగేశ్వరరావు, తిరుపతిరావు, రమేష్, విజరు కుమార్, కుంభ కొండలు, అంగిడి రామారావు, మొగిలి నాగేశ్వరరావు, కొమర గురవయ్య, కంప సాగర్‌బాబు, కంపా వీరమ్మ, కృష్ణవేణి, మార్తమ్మ, అనంతలక్ష్మి, శౌరమ్మ, మేరమ్మ పాల్గొన్నారు.

అప్కాస్ కింద పని చేసే కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయుకులు వై.సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై మాచర్ల మున్సిపాలిటి పరిధిలో అప్కాస్ కింద పనిచేసే కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారు. శిబిరాన్ని ప్రారంభించిన సురేష్ మాట్లాడుతూ జిఒ 36 ప్రకారం ఇంజనీరింగ్ విభాగ కార్మికుల వేతనాలను తక్షణమే పెంచాలన్నారు.గత సమ్మెలో చేసిన ఒప్పందాలు నేటికి అమలుకాకపోవడం బాధాకరమన్నారు.

# ఔటర్ రింగ్ రైలుకు గ్రీన్ సిగ్నల్8 జిల్లాలలో 14 మండలాలను కలుపుతూ అలైన్‌మెంట్

**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 21**

తెలంగాణ రాష్ట్రానికి దక్షిణ మధ్య రైల్వే శాఖ తీపికబురు చెప్పింది. ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్‌కు దక్షిణ మధ్య రైల్వే దాదాపు అంగీకారం తెలిపింది. దేశంలోనే మ్నెట్టమ్నెదటి ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. 392 కిలోమీటర్ల పొడవున ఈ ప్రాజెక్టు రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 8 జిల్లాలు,14 మండలాలను కలుపుతూ ఈ ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టును చేపట్టనుంది. రూ.12,070 కోట్లు వ్యయంతో చేపట్టబోయే ఈ ఔటర్ రింగ్ రైలు 26 కొత్త రైల్వే స్టేషన్లు ఉంటాయి. ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి, రవాణా మెరుగుదలకు కీలకం కానుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఔటర్ రింగ్ రైలు వెళ్లే 8 జిల్లాలు ఇవే

1. మెదక్
2. సంగారెడ్డి
3. వికారాబాద్
4. రంగారెడ్డి
5. మహబూబ్ నగర్
6. నల్గొండ,
7. యాదాద్రి-భువనగిరి
8. సిద్ధిపేట

ఔటర్ రింగు రైలు ఎలైన్‌మెంట్..

ఆలేరు

వలిగొండ

గుళ్లగూడజి

మాసాయిపేటజి

గజ్వేల్ మీదుగా ఔట్ రింగ్ రైల్ ఎలైన్‌మెంట్ ఖరారు కానుంది.

హైదరాబాద్ రీజినల్ రింగు రైల్ ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల పొడవునా సాగే ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని దక్షిణ మధ్య రైల్వే అంచనా. రాష్ట్రంలోని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టాలని దక్షిణ మధ్య రైల్వే సూత్రప్రాయంగా నిర్ణయించింది. 26 స్టేషన్లతో ఫైనల్ ఎలైన్‌మెంట్, ఈ 6 చోట్ల ఆర్ ఓ ఆర్ వంతెనలు, మూడు ప్రతిపాదనలు సిద్ధం చేసిన అధికారులు రెండేళ్ల క్రితం 508 కిలోమీటర్ల పొడవుతో ఔటర్ రింగ్ రైలు మార్గంను ప్రతిపాదించడం జరిగింది. తుది సర్వేలో ఈ ప్రాజెక్టుకు దక్షిణ మధ్యరైల్వే అధికారులు మూడు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మ్నెదటి ప్రతిపాదన



5.8.45 కిలోమీటర్లు, రెండో ప్రతిపాదన 512.51 కిలోమీటర్లు, మూడో ప్రతిపాదన 392.02 కిలోమీటర్లుగా దక్షిణమధ్య రైల్వే అధికారులు ప్రతిపాదించారు. అయితే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, గనుల మంత్రి కిషన్‌రెడ్డిలు ఈ మూడు ప్రతిపాదనలను పరిశీలించారు. అయితే మ్నెదటి రెండు ప్రతిపాదనలు రీజినల్ రింగ్ రోడ్డుకు దూరంగా ఉంటాయని భావించారు. దీంతో మూడో ప్రతిపాదనకు అంగీకారం తెలపడం జరిగింది.

మూడో ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్.

ఇకపోతే మూడో ప్రతిపాదన 392.02కు కేంద్రమంత్రులతోపాటు అధికారులు చర్చించి చివరకు దీనికి అంగీకారం తెలిపారు. ఈ మూడో ప్రతిపాదన వల్ల ఆర్‌ఆర్‌ఆర్‌కు 3-5 కి.మీ. దూరంలో ఉంటుంది. రెండు చోట్ల మాత్రం 11 కి.మీ. దూరం ఉంటుంది. అయితే ఈ ప్రతిపాదన వల్ల దూరం తగ్గినా అభివృద్ధికి అధిక అవకాశాలున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఈ 392.02 కిలోమీటర్ల రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్)ను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు రైల్వే బోర్డుకు పంపించేందుకు కసరత్తు చేస్తున్నారు.

ఔటర్ రింగు రైలుతో ప్రయోజనాలెన్నో..

ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టుతో పరిసర ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది అని అధికారులు, ప్రభుత్వం అంచనా. రీజినల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఈ ఔటర్ రింగు రైలు మార్గాన్ని తీసుకురావడంతో రోడ్డు, రైలు మార్గంతో కూడిన రవాణా ఆధారిత అభివృద్ధి స్పీడు అందుకోనుంది. ఈ ప్రాజెక్టుతో ఆయా రైల్వే స్టేషన్ల నుంచి నగరానికి బస్సులు, మెట్రో రైలు వంటి రవాణా సేవలతో మల్టీమోడల్ కనెక్టివిటీ ఏర్పడే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుంది అని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

# యాప్‌ల రద్దు కోసం అంగన్వాడీల ధర్నా

ప్రత్తిపాడు : అంగన్వాడీల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీలో పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవిని యాప్, ఓటీపీ, ఇకెవైసి తదితర నిబంధనలను తొలగించాలని అంగన్వాడీలు డిమాండ్ చేశారు. గతంలో మాదిరి లబ్ధిదార్ల సంతకాలతో సరుకులు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా సోమవారం ఆందోళనలు చేశారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులోని సిడిపిఒ కార్యాలయం వద్ద ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన తెలిపి సిడిపిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ సరుకులు ఇచ్చేటప్పుడు అంగన్వాడి వర్కర్ ఫొటోతో పాటు, లబ్ధిదారులకు ఫొటోలు తీయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, అయితే ఫోన్లు సరిగా పని చేయకపోవడం, ఇంటర్నెట్ సిగల్స్ సమస్య వల్ల రెండు మూడు గంటలు పడుతోందని, దీంతో లబ్ధిదార్లు విసిగిపోతున్నారని, అంగన్వాడీలు మానసిక వేదనకు గురవుతున్నారని చెప్పారు. అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు 90 శాతం పాడయ్యాయని, యాప్‌ల నిర్వహణకు అనుగుణంగా వేగం, నెట్ సదుపాయంలేక ఆన్‌లైన్ ప్రక్రియ కష్టంగా మారిందని, మరోవైపు ప్రీస్కూల్ నిర్వహణా దెబ్బతింటోందని అన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో నమోదైతేనే సరుకులు వస్తాయంటూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ఇదే కొనసాగితే లబ్ధిదార్లు, పిల్లల సంఖ్య తగ్గుతుందని ఆవేదన వెలిబుచ్చారు. ప్రీస్కూల్ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు.


# రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేసి సహకరించండి అన్న జాస్తి





అమరావతి **నివాస్ న్యూస్ ప్రతినిధి** గతేడాది డిసెంబర్ లో కేంద్రం పంపిన 15వ ఆర్థిక సంఘం నిధులు 1,121 కోట్లను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ గత ఏడు నెలలుగా సర్పంచులు ఎదురుచూపుముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం శూన్యం అని సర్పంచులు వాపోయారు ఈరోజు న రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో జిల్లా కలెక్టర్ల కార్యాలయాల్లో వినతి పత్రాలు ఆంధ్రప్రదేశ్ సర్పంచులు సమర్పించారులి- గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి కి అఖిల భారత పంచాయతీ పరిషత్ (దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా జిల్లా సర్పంచులు వినతిపత్రం స్పందనలో అందజేశారు - రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, ఉ మ్మడి గుంటూరు జిల్లాలోని గ్రామపంచాయతీలు నిధుల లేమితోకొట్టుమిట్టాడుతున్నాయని వెంటనే రావాల్సిన కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ లో రాష్ట్ర ప్రభుత్వానికి పంపించిన 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని జిల్లా సర్పంచులు కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం వద్ద మీడియాతో అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ )జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మీడియా తో మాట్లాడుతూ గత డిసెంబర్లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు 1,121 కోట్ల రూపాయలు ఇంతవరకు పంచాయతీల ఖాతాలో జమ కాకపోవడం విచారకరమన్నారు. కేవలం జీవోలు పరిపాలన అనుమతులు మంజూరు చేసి నిధులు జమ చేయకపోవడం సమంజసం కాదన్నారు ఈ ఆర్థిక సంవత్సరం జూలై నెలలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన 1,000 కోట్లు రూపాయలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు గత సంవత్సరం పంపిన నిధులను గ్రామపంచాయతీలు ఖర్చుపెట్టి ఖర్చుకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కేంద్రానికి పంపిస్తేనే మరో వెయ్యి కోట్లు బదిలీ చేస్తామని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ ఉ న్నతాధికారులు ఇటీవల డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఢిల్లీలో కలిసిన నేపథ్యంలో తెలిపినారు గ్రామ పంచాయతీలకు రావాల్సిన రిజిస్ట్రేషన్ సర్చార్జిని వెంటనే విడుదల చేయాలని కోరారు. నిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీలో పారిశు ద్ధ్య పనులు అధ్వానంగా తయారవుతున్నాయని, ప్రస్తుత వర్షాకాలంలో పరిస్థితి మరింత తీవ్రంగా మారే ప్రమాదం ఉ ందని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని వెంటనే ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రావాల్సిన 1,121 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయించేందుకు కృషి చేయాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అలాగే సర్పంచుల గౌరవ వేతనాన్ని కూడా విడుదల చేయడంతో పాటు పెంచాలని కోరారు. సర్పంచుల సమస్యలపై కలెక్టర్ శ్రీమతి ఎస్ నాగలక్ష్మి సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు కాట్రపాడు సర్పంచ్ మేదరమెట్ల శివశంకర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ల సర్ చార్జి సంవత్సర కాలంగా రావట్లేదని తక్షణం గ్రామపంచాయతీలకు రావలసిన సర్ చార్జిని బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు, మంచాల సర్పంచ్ చందు వెంకట సాంబశివరావు మాట్లాడుతూ సర్పంచుల గౌరవ వేతనాన్ని సకాలంలో విడుదల చేయాలని గౌరవ వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అఖిల భారత పంచాయతీ పరిషత్ (దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు మంచాల సర్పంచ్ చందు వెంకట సాంబశివరావు, కాట్రపాడు సర్పంచ్ మేదరమెట్ల శివశంకర్, వెంగలాయపాలెం సర్పంచ్ నల్లపాటి లలిత కుమారి, మేడికొండూరు సర్పంచ్ పూల నాగమణి , జొన్నలగడ్డ సర్పంచ్ మబ్బు శిరీష సుధాకర్ తదితరులు పాల్గొని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?

రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్



చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.


# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.



సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉ న్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.

నివాస్ న్యూస్



**అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్**